గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 03-01-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-01-03 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-01-04 | 2023-01-05 | 2023-01-06 | 2023-01-07 | 2023-01-08 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.1 | 28.8 | 28.5 | 28.3 | 28.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.0 | 17.8 | 17.6 | 17.7 | 17.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 80 | 83 | 86 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 64 | 62 | 60 | 59 | 60 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 6.0 | 6.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 70 | 60 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 4 | 2 | 4 | 6 |

## వాతావరణ సూచనలు:

వేరుశనగలో ఆకు ముడుత ఆశించవచ్చు. నివార ణగా క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./ లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

• ప్రస్తుతం పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం యొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. • ప్రస్తుతం వేరుశనగలో పొగాకు లద్దె పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివ

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో ఆకుముడత ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేదా) అసిఫేట్ 1.5 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గి మంచుతో కూడిన చల్లని వాతావరణం వున్న ప్రాంతాలలో వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ట్రైసైక్లాజోల్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణం పిలక దశలో వున్న వరిలో అక్కడక్కడా ఉల్లికోడు ఆశించడానికి |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | అనుకూలం. నివారణగా ఫిప్రోనిల్ 4 జి. గుళికలు ఎకరాకు 6.5-8 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో కాయ తొలుచు పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| నువ్వులు | • ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17 మరియు శ్వేత వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./ కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుత వాతావరణంలో మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా ఎమమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.బి. 0.4 మి.లీ./లీ. నీటికి (లేక) క్లోరాంత్రినిలిపోల్ 0.4 మి.లీ./లీ. నీటికి చొ.న. సుడులు (లేదా) మొవ్వు లోపలి ఆకులు తడిచేల పిచికారి చేయాలి. ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు 10 కిలోల తవుడు + 2 కిలోల బెల్లం మరియు 2 కిలోల నీరు కలిపి 24 గంటల పాటు పులియ బెట్టి ఆ మిశ్రమానికి 100 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి సాయంత్రం పూట సుడులు లేదా మువ్వులలో వేయాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • మొగ్గ దశలో వున్న మామిడి పంటలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మరియు నీటిలో కరుగు గంధకం పొడి 2 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. ఇంకా పూత మొదలవని పక్షంలో పొటాషియం నైట్రేట్ 10 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • పచ్చి పూత దశలో వున్న మామిడి పంటలో ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీటరు (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| మిరప | ప్రస్తుతం మిరప పంటలో పైముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |